తెలుగు డిజిటల్ పత్రిక · అక్షరం ఆయుధం, వార్తే మార్గం

T MEDIA

# వేద

(టీ మీడియా అనుబంధం)

ప్రజల కోసం...
ప్రజలతో...
ప్రజల పక్షం...

T MEDIA
SOCIAL
PEOPLE'S SIDE

నిజం నిర్భక్షపాతం | సమాజం కోసం | 24/7 వార్తలు | డిజిటల్ యుగం | ప్రజల పక్షం

సంవత్సరం : 11 | సంచిక : 285 | 2026 సెప్టెంబర్ 22, మంగళవారం | tmedia.net.in | ఖమ్మం నుంచి., ప్రపంచం వరకు..

# ఇక స్పోర్ట్స్ కోటాలో అక్రమాలకు చెక్..

## స్కిల్ టెస్ట్‌తో నకిలీ ధృవపత్రాలకు బ్రేక్

- ఈ నెల 21న గుంటూరులో స్కిల్ టెస్ట్
- AP EAPCET 2026-27 ప్రవేశాలకు వర్తింపు
- అబద్ధాలు తప్పనిసరిగా హాజరు కావాలి: SAAP
- నిపుణుల పర్యవేక్షణలో క్రీడా నైపుణ్యాల పరీక్ష




**అమరావతి, సెప్టెంబర్ 22 (టీ మీడియా):** ఆంధ్రప్రదేశ్‌లో స్పోర్ట్స్ కోటా రిజర్వేషన్ల దుర్వ నియోగంపై ఆరోపణలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (SAAP) కీలక నిర్ణయం తీసుకుంది. స్పోర్ట్స్ కోటా కింద ప్రవేశాలు పొందే అభ్యర్థుల కోసం తొలిసారిగా స్కిల్ టెస్ట్ నిర్వహించనుంది. 2026–27 విద్యా సంవత్సరానికి సంబంధించి AP EAPCET (ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్) ప్రవేశాల్లో స్పోర్ట్స్ కోటాను వినియోగించుకునే అభ్యర్థులకు ఈ నెల 21న గుంటూరులోని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో స్కిల్ టెస్ట్ నిర్వహించనున్నట్లు SAAP సెప్టెంబర్ 18న ప్రకటించింది. స్పోర్ట్స్ కోటా కింద ప్రవేశాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులందరూ తప్పనిసరిగా ఈ పరీక్షకు హాజరుకావాలని SAAP స్పష్టం చేసింది. నిపుణుల పర్యవేక్షణలో అభ్యర్థుల క్రీడా నైపుణ్యాలను పరీక్షించనున్నారు.

### ఇంజనీరింగ్ ప్రవేశాల్లో 0.5 శాతం స్పోర్ట్స్ కోటా

ఆంధ్రప్రదేశ్‌లో ఇంజినీరింగ్ ప్రవేశాల్లో 0.5 శాతం స్పోర్ట్స్ కోటా అమల్లో ఉంది. 2026–27 విద్యా సంవత్సరానికి రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 1,50,828 ఇంజినీరింగ్ సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఈ రిజర్వేషన్ ప్రకారం సుమారు 754 సీట్లు స్పోర్ట్స్ కోటా కింద భర్తీ చేసే అవకాశం ఉంది. అయితే కన్వీనర్ కోటా, కళాశాల, కోర్సుల వారీగా అందుబాటులో ఉన్న సీట్ల ఆధారంగా తుది కేటాయింపు జరుగుతుంది.

**గుర్తింపు పొందిన క్రీడలు**

అథ్లెటిక్స్, బ్యాడ్మింటన్, బాస్కెట్‌బాల్, బాక్సింగ్, చెస్, క్రికెట్, ఫుట్‌బాల్, హాకీ, జూడో, కబడ్డీ, ఖో-ఖో, షూటింగ్, స్విమ్మింగ్, టేబుల్ టెన్నిస్, టెన్నిస్, వాలీబాల్, వెయిట్‌లిఫ్టింగ్, రెజ్లింగ్ తదితరాలు.

కొన్ని క్రీడా సంఘాలు నకిలీ ధృవపత్రాలు జారీచేస్తాయన్న ఆరోపణలు నేపథ్యంలోనే సెప్టెంబర్ 21న స్కిల్ టెస్ట్ నిర్వహించేందుకు SAAP చర్యలు చేపట్టింది.

# APPSC ఉద్యోగాల జాతర

## 20 శాఖల్లో భారీగా నియామకాలకు నోటిఫికేషన్లు

- అక్టోబర్ 16 నుంచి నవంబర్ 5 వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు
- గ్రూప్ 1 సర్వీస్ పోస్టులతో పాటు పలు శాఖలో భారీ నియామకాలు
- మొత్తం 20 శాఖలకు నోటిఫికేషన్
- మరో శాఖలో 16, 24 తేదీలో నోటిఫికేషన్లు




**అమరావతి, సెప్టెంబర్ 22 (టీ మీడియా):** పలు శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయడానికి ఏపీపీఎస్సీ నోటిఫికేషన్లు విడుదల చేసింది. ఇందులో గ్రూప్ 1 సర్వీస్ పోస్టులతో పాటు అటవీ, కాలుష్య నియంత్రణ మండలి, గిరిజన సంక్షేమ, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ సబార్డినేట్ పోస్టులు అనేకం ఉన్నాయి. వివిధ శాఖల్లో భర్తీ చేయనున్న ఈ ఉద్యోగాలకు సంబంధించి అక్టోబర్ 16 నుంచి నవంబర్ 5 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నటటు తెలిసింది. మొత్తం 20 శాఖలకు సంబంధించి పోస్టులకు నోటిఫికేషన్ విడుదలైంది. మరో ఐదు శాఖలకు సంబంధించి పోస్టులకు ఈ నెల 16న, మరో 10 శాఖల్లో ఉద్యోగాలకు ఈ నెల 24న వేయనున్నట్లు ఏపీపీఎస్సీ వెల్లడించింది.

**ప్రముఖ నోటిఫికేషన్లు**

| | |
|---|---|
| 07/2026 | గ్రూప్-I సర్వీసెస్ పోస్టులు (సాధారణ నియామకం) |
| 08/2026 | ఏపీ. కాలుష్య నియంత్రణ మండలి అసిస్టెంట్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ |
| 09/2026 | A.P. ఆర్థిక, గణాంక సేవలల్లో అసిస్టెంట్ డైరెక్టర్ |
| 10/2026 | A.P. గిరిజన సంక్షేమ రాష్ట్ర సేవలల్లో అసిస్టెంట్ డైరెక్టర్ |
| 11/2026 | A.P. రాష్ట్రఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీలో అసిస్టెంట్ డైరెక్టర్ (ఫోరెన్సిక్ ఇంజనీరింగ్/ఫిజిక్స్/కెమిస్ట్రీ/బయాలజీ) |
| 12/2026 | A.P. జువెనైల్ వెల్ఫేర్ సర్వీసెస్‌లో డిస్ట్రిక్ట్ ప్రొబేషన్ ఆఫీసర్ గ్రేడ్-II ఇన్‌టేక్ ప్రొబేషన్ ఆఫీసర్ |
| 13/2026 | A.P. మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ సబార్డినేట్ సర్వీస్‌లో సూపర్‌వైజర్ గ్రేడ్-I (కేవలం మహిళలకు) |

పూర్తి వివరాల కోసం అధికారిక వెబ్‌సైట్ చూడండి.




# చదివింది ఎక్కువకాలం గుర్తుండాలంటే..

# ఈ 5 నోట్ టేకింగ్ టెక్నిక్స్

విద్యార్థులు తమ చదువులో ఉపయోగించుకోగల ఐదు యాక్టివ్ నోట్-టేకింగ్ పద్ధతులు..

### 1 కార్నెల్ మెథడ్: నోట్స్‌తో పాటు రీకాల్

ప్రతి పేజీని మూడు భాగాలుగా విభజించండి. ఎడమవైపు ప్రశ్నలు/సూచనలు, కుడివైపు నోట్స్, దిగువన సారాంశం, క్లాస్ తరువాత ప్రశ్నలు రాసి, మొత్తం విషయాన్ని గుర్తుచేసుకుని రెండు వాక్యాల్లో సారాంశం రాయాలి.

### 2 ఫెయిన్‌మన్ టెక్నిక్: అర్థమయ్యే వరకు సులభంగా వివరించండి

ఒక కాన్సెప్ట్‌ను ఏమీ తెలియని వ్యక్తికి వివరిస్తున్నట్లుగా సులభంగా రాయండి. ఎక్కడైనా వివరణ ఆగిపోతే అక్కడే మీ అవగాహన లోపాన్ని గుర్తించండి. ఆ భాగాన్ని మళ్లీ చదవి, మరోసారి సులభంగా రాయండి.

పోటీ పరీక్షలకు ఉపయోగం: UPSC, APPSC, TSPSC, NEET, JEE మొదలైన పరీక్షలకు.

### 3 మైండ్ మ్యాపింగ్: విషయాలు మధ్య సంబంధాలు గుర్తించండి

మధ్యలో ప్రధాన అంశం, అక్కడి నుంచి ఉప అంశాలు, వాటి వివరాలు శాఖలుగా చూపండి. ఒకదానితో ఒకటి సంబంధం ఉన్న అంశాలను చదివేటప్పుడు ఇది చాలా ఉపయోగకరం. సాధ్యమైనప్పుడల్లా చేతితోమైండ్ మ్యాప్ తయారు చేయండి.

సరైన నోట్లు.. సాఫల్యానికి తొలి మెట్టు!

చదువు ఒక దిశ.. నోట్లు ఒక తోడు.. పట్టుదలే విజయం!